క్లుప్తంగా

రేషన్ బియ్యం స్వాధీనం



రోలుపడి(తిరువూరురూరల్): మండలంలోని రోలుపడి శివారు సూరవరంలో బుధవారం ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం సంచులను మంగళవారం రాత్రి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దారు సురేష్‌బాబు కథనం మేరకు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పీడీఎస్ డీటీ శ్వేత, సిబ్బంది గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పౌరసరఫరాల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక



చాట్రాయి: మండలంలో 2022–23 సంవత్సరాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ, ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 542 పనులకు కూలీలకు రూ.8.68 కోట్లు, మెటీరీయల్ పేమెంట్ రూ.2.69 కోట్లతో చేసిన పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి జి.సుధాకరరావు, విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఎస్ఆర్‌పీలు కె.మన్మథరావు, ఎస్.లక్ష్మణరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ మురళీమోహనరావు, ఏపీఓ జి.లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

రూ.7 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణం

పొందుగల(మైలవరం): మైలవరం మండలం పొందుగల గ్రామంలో రూ.7 లక్షలతో శ్మశానం, అంతర్గత రహదారుల నిర్మాణం పనులు బుధవారం చేపట్టారు. ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని పనులు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ చొరవతో పనులు ప్రారంభించినట్లు ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాజిస్వామి తెలిపారు. పొందుగల గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, ముస్లిమ్‌ల శ్మశాన వాటికలకు వెళ్లే రహదారులు, ఎస్సీ కాలనీ ప్రాంతంలో అంతర్గత రహదారులు నిర్మాణం పనులను మండల పరిషత్ నిధులు రూ.5లక్షలు, జెడ్పీ నిధులు రూ.2లక్షలతో చేపట్టారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సూరేపల్లి అభివృద్ధి

ముసునూరు: సూరేపల్లి గ్రామ అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చలవతోనే జరిగిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అక్కిరెడ్డిగూడెంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత, వర్గ, వర్ణ, పార్టీ భేదం లేకుండా గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తామని, బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. మూడేళ్ల క్రితం ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సూరేపల్లి గ్రామ ప్రజల దాహం తీర్చేందుకు బోరు వేయించారన్నారు. దీనికి అయిన రూ.2,50,000 ఎం బుక్ ద్వారా అప్పుడే బుజ్జికి చెల్లించినట్లు పేర్కొన్నారు. మోటారు సర్వీసు వైరు కొనుగోలు, మోటారు స్థాన మార్పిడి ఖర్చులు రూ.30,000 బకాయిని మాత్రం నూతన పంచాయతీ కార్యవర్గం ద్వారా తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. దీనిపై టీడీపీ నాయకులు రూ.ఐదు లక్షలు బాకీ చెల్లించాలంటూ ఓ పత్రికలో అసత్య కథనం రాయించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి అబద్ధాలు, అసత్య కథనాలను ఖండిస్తున్నామని తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కె.రాజానాయన, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, మాజీ సర్పంచ్ కొల్లి అనిల్, నాయకులు కొల్లి రామాంజనేయులు, ముల్లంగి రామారావు, సాంబశివరావు పాల్గొన్నారు.


విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తండ్రి మందలించాడని విద్యార్థి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన భవానీపురం స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊర్మిళానగర్‌కు చెందిన మెట్టెల సుబ్బారావు స్థానిక ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 2వ తేదీ ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం 5 గంటలకు తిరిగి వచ్చాడు. ఇంటికి ఆలస్యంగా వచ్చావు ఇప్పటి వరకు ఎక్కడికి వెళ్లావని తండ్రి సుబ్బారావు మందలించాడు. తండ్రికి సరైనా సమాధానం చెప్పకపోగా పుస్తకాలు ఎప్పుడు కొంటారని ఎదురు ప్రశ్నించాడు. ఆ తర్వాత బాలుడు తండ్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి 8 గంటల సమయంలో వచ్చి చూడగా సుబ్బారావు కనిపించలేదు. అప్పుడప్పుడు గాంధీనగర్ చారిటబుల్ ట్రస్ట్ వద్దకు వెళ్లాడని తెలిసి అక్కడికి వెళ్లి ఆరా తీశారు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికారు. రైల్వే, బస్ స్టేషన్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీనిపై భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా బాలుడు అదృశ్యంపై కేసు నమోదు చేశారు.

నెరవేరిన సొంతింటి కల

మైలవరం నియోజకవర్గంలో 23,253 ఇళ్ల మంజూరు

మైలవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో తమ సొంతింటి కల నెరవేరిందని గృహ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మైలవరం నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. నవరత్నాల పథకంలో భాగంగా పొలాలు కొనుగోలు చేసి కాలనీల నిర్మాణాలు జరుగుతుండటంతో పేదల మోములో చిరునవ్వులు చిందుతున్నాయి. అద్దె ఇళ్లలో ఉంటున్న తాము సొంతగా ఇంటి యజమానులం అవుతామని ఊహించలేదని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో తమ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గంలో 23,253 మందికి ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. ఇప్పటికే 4,461 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మైలవరం మండలం చంద్రాల గ్రామంలో 14 పేద గిరిజనుల(ఎరుకలు)కు జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వీరిలో సగం మందికి పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని నివాసం కూడా ఉంటున్నారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, తాగునీరు, రోడ్ల నిర్మాణాల పనులు జరుగుతున్నాయి. చంద్రాల గ్రామంలో గిరిజనుల ఇళ్ల నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఒక్కొక్క ఇంటికి అదనంగా రూ.70వేల చొప్పున మంజూరు చేయించడంతో వారు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని కొంత మంది నివాసం కూడా ఉంటున్నారు.





చంద్రాల గ్రామం జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు

లబ్ధిదారులకు చెల్లింపులు ..

ఇళ్ల నిర్మాణాలకు నగదు రూపంలో	– రూ.94,22,00,372
మెటీరియల్ రూపంలో	రూ.37,42,86,186

జగనన్న కాలనీలో ఇంటి స్థలం ఇచ్చారు

మైలవరంలో నాకు సొంత ఇల్లు లేదు. కూలి పనులు చేసుకుంటున్న నాకు జగనన్న కాలనీలో స్థలం ఇచ్చారు. ఇంటి నిర్మాణ పనులు మొదలు పెడతాను. ఇప్పటి వరకు అద్దె ఇంట్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నాను. వైఎస్సార్ ప్రభుత్వం రాకతో మాకు లబ్ధి చేకూరింది.

– తొమ్మండ్రు యేసు, మైలవరం

‘జగనన్న సురక్ష’తో అందరికీ మేలు

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులందరికీ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు మండలం సిద్ధార్థనగర్‌లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వినతులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా, ఎప్పుడూ చూడని విధంగా పేదల పట్ల ఇంత ప్రేమ చూపిస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో కూడా గెలుపించుకోవడానికి ప్రజలందరూ సన్నద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం 470 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, స్పెషల్ ఆఫీసర్ ఎస్.రామ్మోహన్‌రావు, ఎంపీడీఓ వీఏ విజయకుమార్, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, సర్పంచ్ బాణావతు చిలకమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు రామిశెట్టి కృష్ణ, ఆరేపల్లి రాంబాబు పాల్గొన్నారు.

రెండో సచివాలయం పరిధిలో

నూజివీడు: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక రెండో సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ చేతుల మీదుగా 480 మంది లబ్ధిదారులకు ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మీరాబాయి, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు మున్ని, జోగారావు, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



నూజివీడు 2వ సచివాలయ పరిధిలో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

విస్సన్నపేట మండల ఉత్తమ రైతుగా గోపాలరావు

విస్సన్నపేట: మండల ఉత్తమ రైతుగా పుట్రేల గ్రామానికి చెందిన గార్లపాటి గోపాలరావు ఎంపికయారు. విజయవాడలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రైతుదినోత్స వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల ఉత్తమ రైతుగా ఎంపికై న గోపాలరావును గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, ఎమ్మెల్యే సామినేని ఉదయబాను, కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు సమక్షంలో సన్మానించి, జ్ఞాపికను అందజేసారు.

రెడ్డిగూడెం మండల ఉత్తమ రైతుగా శ్రీనివాసరావు

రెడ్డిగూడెం: మండలంలోని కుదప గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు నాణ్యమైన అధిక దిగుబడులు పండించినందుకు ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికయ్యారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఉత్తమ రైతు అవార్డును బుధవారం విజయవాడలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను చేతుల మీదుగా అందజేశారు.



గోపాలరావుకు జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి జోగి రమేష్



అవార్డు అందుకుంటున్న రైతు శ్రీనివాసరావు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



చిత్తపూరులో లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను అందిస్తున్న దేశిరెడ్డి



అక్కిరెడ్డిగూడెంలో ధ్రువపత్రాల పంపిణీ

ఆగిరిపల్లి(నూజివీడు): ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు అన్నారు. ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం చొప్పరమెట్ల, కలటూరు గ్రామాలకు చెందిన 1040 మందికి ధ్రువీకరణ వపత్రాలను అందజేశారు. ప్రత్యేకాధికారి వెంకటరత్నం, ఎంపీడీఓ పి.శంకర్‌రావు, తహసీల్దార్ ఉదయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, వైస్ ఎంపీపీ సాంబశివరావు పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో అందరికీ సంక్షేమ ఫలాలు నూరుశాతం అందుతున్నాయని వైస్ ఎంపీపీ కె.రాజానాయన, జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. జగనన్న సురక్ష మండల ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన బుధవారం అక్కిరెడ్డిగూడెంలో జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 990 మంది లబ్ధిదారులకు వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం జగనన్న సురక్ష సభకు గుర్తుగా ప్రాంగణంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సబ్ కలెక్టర్ కొబ్బరి మొక్కలు నాటారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ సేవలకు సంబంధించిన స్టాల్స్, వైద్యాధికారి కరీముల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ఆయన పరిశీలించారు.

కనివిని ఎరుగని రీతిలో పథకాలు

చాట్రాయి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్టు ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చాట్రాయి మండలం చిత్తపూరు సచివాలయం-1లో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు.

తిరువూరులో..

తిరువూరురూరల్: మండలంలోని రెండు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. కోకిలంపాడు, ఎర్రమాడు గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో వచ్చే అర్జీలకు వెంటనే ధ్రువపత్రాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని చనుబండ సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు మండల ప్రత్యేక అధికారి నెహ్రూబాబు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అర్హులకు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ధ్రువ పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు.



చొప్పరమెట్లలో సర్టిఫికెట్లను అందిస్తున్న జెడ్పీటీసీ వీరబాబు తదితరులు



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని జెడ్పీటీసీ సభ్యు డు పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. మండలంలోని అన్నేరావుపేట పంచాయతీ, రెడ్డిగూడెం సచివాలయం-2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నా రు. ప్రభుత్వమే ఇంటింటికీ అధికారులను, వలంటీర్లను పంపించి ఏ కుటుంబమైనా అర్హత ఉండి ఇంకనూ సంక్షేమ పథకాలు పొందని వారిని గుర్తించి ఉచితంగా వారికి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణీ, సచివాలయాల మండల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వర ప్రసాద్‌రెడ్డి ఎంపీడీఓ వై విష్ణు ప్రసాద్, తహసీల్దార్ పాల్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పెద్దకొమిర(గంపలగూడెం): పెద్దకొమిర సచివాలయం పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం ఏడు గంటలనుంచి నిర్వహించే కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు మిషన్ వాత్సల్య పథకంపై సమీక్ష

తిరువూరు: అనాథ బాలలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీడీపీఓ సత్యవతి తెలిపారు. బాలల హక్కుల కమిషన్ రాష్ట్ర సభ్యుడు సీహెచ్ రాజేంద్రప్రసాద్ ఈ సమీక్షకు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరువూరు షాదీఖానాలో సమీక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

సచివాలయం తనిఖీ

కోకిలంపాడు(తిరువూరురూరల్): మండలంలోని కోకిలంపాడు గ్రామ సచివాలయాన్ని బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు తనిఖీ చేశారు. సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న పలు అర్జీల పరిష్కారానికి సిబ్బంది తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఈఓపీఆర్డీ వెంకటరత్నం పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి జీర్ణించుకోలేక ఆరోపణలు

మైలవరం: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి జీర్ణించుకోలేక స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌పై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మైలవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కుమ్మరి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో మైలవరంలో ప్రభుత్వ ఆస్పత్రిని సరికొత్త హంగులతో నిర్మాణం చేపట్టించి ప్రజలకు ఉపయోగకరంగా చేశారని, నియోజకవర్గంలో పేదలకు జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణాలు కూడా చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నియోజకవర్గంలో డ్రెయినేజీలు, రోడ్లు నిర్మాణాలు చేపట్టి ఉంటే ప్రజలు ఆయన్నే గెలిపించేవారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తన సొంత పనులపై అమెరికా వెళితే దానిని కూడా రాజకీయం చేయడం టీడీపీ నాయకులకే చెల్లిందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇటువంటివి మానుకోవాలని హితవు పలికారు.

నేడు రెండు గ్రామాల్లో ‘జగనన్న సురక్ష’

విస్సన్నపేట: మండలంలో పుట్రేల-2 సచివాలయం, కొర్లమండ సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ బుధవారం తెలిపారు. ఉదయం 9.30 నుంచి ఆయా సచివాలయాలవద్ద టోకెన్లు పొందిన వారికి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని గుంటుపల్లి సచివాలయం-3, మూలపాడు సచివాలయం-2 పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం సచివాలయం-3 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: మండలంలోని పెద్దకొమిర, అమ్మి రెడ్డిగూడెం సచివాలయాల్లో గురువారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. వివిధ సర్టిఫికెట్లు కోరుతూ గ్రామస్తుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయా సభల్లో పరిష్కారిస్తామని పేర్కొన్నారు.

నేడు వ్యాక్సినేషన్

నూజివీడు: స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో ప్రపంచ జునోసిస్ డే ను పురస్కరించుకుని ఈ నెల 6న పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలను ఉచితంగా వేయనున్నట్టు ఆ శాఖ నూజివీడు సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.రమణారావు తెలిపారు. మనుషుల నుంచి జంతువులకు, జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తామన్నారు.

నెల ప్రారంభంలోనే పింఛన్లు చెల్లించాలి

నూజివీడు: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ల నగదు ప్రతి నెలా ప్రారంభంలో చెల్లించాలని ఆ ఉద్యోగుల సంఘం నూజివీడు శాఖ అధ్యక్షుడు వంగల గోవిందరావు కోరారు. నూజివీడులోని సంఘం కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన నెలవారీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్‌కం ట్యాక్స్ ఫైలింగ్‌ను ఈనెలాఖరు కల్లా రిటైర్డ్ ఉద్యోగులందరూ పూర్తిచేయాలన్నారు.

మద్యం దుకాణంలో చోరీయత్నం

తిరువూరు: స్థానిక కట్టిలేరు సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. దుకాణ షట్టర్లు ధ్వంసం చేసి లోనికి ప్రవేశించి నగదు అపహరించేందుకు దుండగులు ప్రయత్నించగా, రాత్రి గస్తీ పోలీసులు రావడంతో పరారయ్యారు. ఆగంతకులు వచ్చిన కారును వదిలిపోగా, పోలీసులు స్వాధీనపరచుకున్నారు. ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

ఆగిరిపల్లి(నూజివీడు): మండలంలోని ఈదరలో నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పలగాని నరసింహారావు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీ, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని కోరారు.

పథకాలను అమలు చేసే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి పథకాలను అమలు చేస్తోన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక 27వ వార్డులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల వల్ల కలిగిన లబ్ధిని ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఒకవైపు సంక్షేమ పాలన అందిస్తూనే నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను, ఆస్పత్రులను బలోపేతం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 12వేల మంది పేదలకు నివేశన స్థలాలను పంపిణీ చేసి, వారికి గృహాలను మంజూరు చేశామని చెప్పారు. ఓడరేవుల నిర్మాణానికి, ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో పాలించిన చంద్రబాబు ఏనాడైనా పేదల సంక్షేమానికి ఒక్క పథకమైనా అమలుచేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబును నమ్మితే సంక్షేమ పథకాలేవీ ఉండబోవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ సీతాకుమారి, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్‌రషీద్, డీఈ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు